గుంతకల్లు జోన్
ఆంధ్రజ్యోతి

బుధవారం 08-09-2010 7

పేద ముస్లిం మహిళలకు దుస్తుల పంపిణీ

గుంతకల్లురూరల్,సెప్టెంబర్7(ఆన్‌లైన్): గుంతకల్లు మండలంలోని ఎన్. కొట్టాల గ్రామంలోని 150 మంది పేద మహిళలకు నక్కనదొడ్డి పంచాయతీ సర్పంచ్ ఎన్ నాగరత్నమ్మ రంజాన్ పండుగ సందర్భంగా దుస్తులను అందజేశారు. ఎన్ నాగరత్నమ్మ, ఆమె భర్త మాజీ ఎంపీటీసీ సభ్యుడు భీమలింగప్ప తల్లిదండ్రులైన పెద్దక్క, తిమ్మప్ప జ్ఞాపకార్థం 17 ఏళ్ల నుంచి ఈ గ్రామంలోని ముస్లిం మహిళలందరికీ రంజాన్ సందర్భంగా చీరలను అందజేస్తూ వస్తున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంతకల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి ముస్లిం మహిళలకు రూ. 18 వేలు విలువ చేసే చీరలను అందజేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి ఉపాధ్యక్షుడు శంకర్ నారాయణ, విశ్వనాథ్, ఎన్. కొట్టాల గ్రామస్థులు పాల్గొన్నారు.

ముస్లిం మహిళలకు దుస్తులను అందజేస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి

పోటీపోటీగా 'ఆర్టీసీ' ప్రచారం

గుత్తి,సెప్టెంబర్7(ఆన్‌లైన్): ఈనెల 9న జరుగనున్న ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల కోసం గుత్తి డిపోలో కార్మిక సంఘాలు పోటీపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. పోలింగ్‌కు ఒక్కరోజు మాత్రమే గడువు ఉండటంతో యూనియన్ నాయకులు ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. డిపో పరిధిలో 124 ఓట్లు ఉన్నాయి. మొత్తం ఓట్లు పోల్ అయ్యే విధంగా నాయకులు కార్మికులను అభ్యర్థిస్తున్నారు. ఎంప్లాయిస్ యూనియన్ తరుపున డిపో ప్రధాన కార్యదర్శి పీకే రాముడు, అధ్యక్షుడు జేపీ రాముడు, సంయుక్త కార్యదర్శి బీహెచ్ సాహెబ్, కోశాధికారి శివుడు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్ఎంయూ డిపో కార్యదర్శి జేఎస్ శంకరయ్య, సహాయ కార్యదర్శి ఎంఆర్ గోపాల్, గౌరవ అధ్యక్షుడు ఎస్ఆర్ చంద్రుడు, సంయుక్త కార్యదర్శి పీ వెంకటేశ్, కోశాధికారి ఏబీ ప్రసాద్ ప్రచారం చేస్తున్నారు. కాగా డిపోకు చెందిన టీఎన్‌టీయూసీ, ఎన్‌డబ్ల్యూఎఫ్ యూనియన్‌లు ఎంప్లాయిస్ యూనియన్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిసింది.

కార్యాలయం ప్రారంభిస్తున్న నాయకులు, ప్రచారం చేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

ఎన్ఎంయూ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

ఈనెల 9న జరుగనున్న గుర్తింపు ఎన్నికల కోసం గుత్తి డిపో ఎన్ఎంయూ మంగళవారం డిపో ఎదుట కార్యాలయం ప్రారంభించింది. ఎన్ఎంయూ రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి ఎమ్ఎన్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసుదేవరెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేసి కార్యాలయం కార్యాలయం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఎన్ఎంయూను భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ రీజనల్ ముఖ్య ఉపాధ్యక్షుడు వీఎన్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎన్ఎం నాయకులు

'ఎన్ఎంను గెలిపించండి'

ఉరవకొండరూరల్: ఉరవకొండ ఆర్టీసీ డిపో ఆవరణలో నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజనల్ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ కార్మిక ప్రయోజనాలను తాకట్టు పెట్టిందన్నారు. కార్యక్రమంలో సాంబశివప్ప, టీఎన్‌రెడ్డి, రామనగేష్, ఉరవకొండ డిపో కార్యదర్శి రఘుపతి అధ్యక్షులు వెంకటేశ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు రామాంజనేయులు పాల్గొన్నారు.

గుంతకల్లులో..

గుంతకల్లురూరల్: ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో భాగంగా ఎన్ఎంయూ సంఘం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంతకల్లు ఆర్టీసీ డిపోలో మంగళవారం నిర్వహించిన ఎన్ఎంయూ సమావేశానికి సంఘ గౌరవాధ్యక్షుడు వై వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. గురవారం జరగనున్న డిపో ఎన్నికల్లో ఎన్ఎంయూకు ఘన విజయం సాధించి పెట్టాలని కార్మికులకు ఎన్ఎంయూ రాష్ట్ర కార్యదర్శి హెచ్ఎన్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాస్కర్ నాయుడు, ఎస్ సాంబశివప్ప, డిపో అధ్యక్షుడు ఎస్వై స్వామి, కార్యదర్శి టీఏ రహిమాన్, మల్లికార్జున, వాసుదేవరెడ్డి, రాంనగేశ్ పాల్గొన్నారు.

ఎన్ఎంయూ సమావేశంలో మాట్లాడుతున్న వై వెంకటరామిరెడ్డి

మీ సేవలో ....

ఆంధ్రజ్యోతి

మీ సమస్యలు తెలపండి
9985411158
ఆంధ్రజ్యోతి కాపీ కోసం
9985411657
ప్రకటనల కోసం:
9985921393

సంక్షిప్తం

పాడి పశువులకు బీమా: జేడీఏ

ఉరవకొండరూరల్: పాడి పశువుల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జేడీఏ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నింబగల్లు గ్రామంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశవాళి సంకరజాతి ఆవులు గేదెలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏడీఎహెచ్‌లు జయకుమార్, వెంకటేశ్వర్లు, పశువైద్యాధికారి రమేష్‌బాబు, గోపాలమిత్ర పాల్గొన్నారు.

రేపు కళాశాలల బంద్

గుత్తి: విద్యార్థుల ఫీజు రీ యింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కళాశాలల బంద్ నిర్వహించనున్నట్లు టీడీపీ పట్టణ అధ్యక్షుడు పురుషోత్తం, టౌన్ బ్యాంకు అధ్యక్షుడు జిలాన్ తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రీ యింబర్స్‌మెంట్ చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌చౌదరి, మైనార్టీసెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్ఎంబాష పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

మణికంఠ గ్యాస్ ఏజెన్సీస్, గుంతకల్లు
ఆగస్టు 23, 24 తేదీల్లో బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సిలిండర్లు సరఫరా చేయబడును.

వినాయక గ్యాస్ ఏజెన్సీస్, గుంతకల్లు
సిలెండర్లు లేవు కావున సరఫరా చేయబడదు.

భారత్ గ్యాస్ ఏజెన్సీస్, గుత్తి
5వ తేదీ నమోదు చేసుకున్న వారికి సుమారు 500 మందికి సిలెండర్లు సరఫరా చేస్తారు.

ఇండేన్ గ్యాస్ ఏజెన్సీస్, ఉరవకొండ
సిలెండర్లు లేవు కావున సరఫరా చేయబడదు.

(ఆన్‌లైన్,గుంతకల్లు)

'సమ్మెను జయప్రదం చేయండి'

ఉరవకొండరూరల్,సెప్టెంబర్7(ఆన్‌లైన్): వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారా మెడికల్ పార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నిషియన్స్, స్టాఫ్ నర్సులను రెగ్యూలైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పారా మెడికల్ సంఘం సభ్యులు ప్రసాద్‌రావు, రమేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 6నెలకు ఒక్కసారి జీతాలు తీసుకుంటూ విధులను నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి గతంలో అనేక సార్లు దృష్టికి తీసుకెళ్లినా రెగ్యులర్ చేయకుండా నిర్లక్ష్యం వస్తోందని నూర్‌మహమ్మద్, వాసు, వెంకటేశ్ పేర్కొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పారా మెడికల్ సంఘం నాయకులు

హాస్టళ్లే తనిఖీ

గుత్తి,సెప్టెంబర్7(ఆన్‌లైన్): పట్టణంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను జిల్లా సాంఘీక అధికారి(డీఎస్‌డబ్ల్యూఓ) మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్తికోండ రోడ్డులో ఉన్న నెంబర్ 1, నెంబర్2, నెంబర్ 4 గృహాలను పరిశీలించారు. ఆయా వసతి గృహాల్లోని మరుగుదొడ్లను, తరగతి గదులను తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విచారించారు. నెంబర్1 వసతి గృహంలో తాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య ఉందని విద్యార్థులు ఆయనకు విన్నవించారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను, కనీస సదుపాయాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ హుసేన్‌పీరా, పంచాయితీ రాజ్ గుత్తి డీఈఈ మహాలింగప్ప, హెచ్‌డబ్ల్యూఓలు భాస్కర్‌రెడ్డి, శ్రీరాములు పాల్గొన్నారు.

కందిపంటపై పొలంబడి

గుత్తిరూరల్,సెప్టెంబర్7(ఆన్‌లైన్): సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు రైతులకు సూచించారు. మండలంలోని బసినేపల్లి గ్రామంలో మంగళవారం జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద కందిపంటపై పొలంబడి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు,మందులు అధిక మోతాదులో వాడటం వల్ల పంట దిగుబడి తగ్గి నాణ్యమైన ఉత్పత్తులు రావడంలేదన్నారు. కావున రైతులు జీవ సంబంధమైన పురుగు మందులు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఆదర్శ రైతులు జగన్నాథ్, నాగరాజు, రైతులు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

హలో ఆన్‌లైన్

ప్ర: గడేకల్లు వసతి గృహంలో మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. – విద్యార్థులు, గడేకల్లు

జ: నిధులు వచ్చిన వెంటనే వాటిని మరమ్మతులు చేస్తాం. – వార్డెన్ మహబూబ్‌బాషా

ప్ర: మండంలోని డొనేకల్లు గ్రామంలోను, గాజుల మల్లాపురంలోను విద్యుత్ సక్రమంగా రావటం లేదు.– గ్రామస్థులు

జ: విద్యుత్ సక్రమంగానే వస్తోంది. గాలికి అక్కడక్కడ బ్రేకేడౌన్ కావటంతో సమస్యలు వస్తున్నాయి. దీన్ని కూడా సరిచేస్తాం. – ఏఈ, విద్యుత్

ప్ర: తాగునీటి బోర్లు చెడిపోయి పట్టించుకునే వారులేరు. వాటిని ఎప్పుడు మరమ్మతులు చేస్తారో తెలియదు. – పెన్నాయ్య, వేల్పుమడుగు

జ: వెంటనే మరమ్మతులు చేస్తాం. ఏఈ, నాగరాజు

ప్ర: ఆరోగ్య ఉపకేంద్రాలలో సిబ్బంది సక్రమంగా ఉండటంలేదు. సిబ్బందిని ఉపకేంద్రాల్లో ఉండేలా చూడాలి– తిప్పన్న, ఎన్. తిమ్మాపురం

జ: ఆరోగ్య సిబ్బంది ఉపకేంద్రాల్లో ఉండేలా జిల్లా అధికారులే ఆదేశాలు జారీ చేశారు. ఇక మీదట కూడా వాళ్లు ఆరోగ్య కేంద్రాల్లో ఉండేలా చర్యలు తీసుకుంటాం. – వైద్యుడు, ఎర్రిస్వామిరెడ్డి

(ఆన్‌లైన్, విడపనకల్లు)

వేల్పుమడుగులో చెడిపోయిన బోరు